

## నిరుపేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

### ఇంట్లో సంబురాలు

కడెం, మే 11 (ప్రజా జ్యోతి): మండలంలోని లింగాపూర్ గ్రా మానికి చెందిన జాడి చంద్రకళ గంగన్న ల కుమారుడు చిరంజీ వి జాడి రంజిత్ కుమార్ మహ బుబ్ నగర్ క్యాంపస్ లో చదివి ప్రథమ స్థానంలో ఎంబిబిఎస్ పట్టా పొందారు. ఈ సందర్భం గా వారి స్వగృహంలో ఆనందో త్సాహాలు వెల్లి విరిశాయి.వారి అమ్మానాన్న లని గ్రామస్తులు ఘనంగా సన్మానించి సత్కరిం చారు. మీ టాయిలు తినిపిం చారు.కడం మండలంలోని నే తకాని సమాజానికి ఒక ఆణి ముత్యం భవిష్యత్తులో మరె న్నో ఉన్నత చదువులు చదివి పేదలకు న్యాయమైన, మెరుగై న వైద్యం అందించాలని కోరా రు. వారి అమ్మానాన్నల కష్టా న్ని వృధా చేయకుండా వారు కన్నా కళలను వృధా చేయకుం డా మంచి పేరు ప్రతిష్టలు తె చ్చి పెట్టాలని కోరారు. అంతే కాదు వారి రెండవ కుమారుడు జాడి ఉదయ్ కుమార్ ఫోర్త్ ఇయర్ ఎంబిబిఎస్, వారి కు మార్తె జాడి పూజిత హెూమి యోపతి మొదటి సంవత్సరం చదువుతున్నారు. వీరు భవి ష్యత్తులో గొప్ప గొప్ప చదువు లు చదివి యావత్ నేతకాని సమాజానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులు దుల్లె వెంక టేష్, బోదాసు చిన్న రాజన్న, బి యస్ పి పార్టీ కడం మండ ల అధ్యక్షుడు అంకంపేట గం గాధర్, బోర్లకుంట రాజేష్, నా గే ష్, ప్రశాంత్ తదితరులు పా ల్గొన్నారు.

## అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

### బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చు కున్న కాంగ్రెస్ నాయకులు
### మాజీ సర్పంచ్ నాగోరావ్, మాజీ ఉప సర్పంచ్ అడేళ్లు
### గులాబీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించిన ఎమ్మెల్యే అని ల్ జాధవ్
### రాష్ట్రాన్ని చిన్న చూపుగా మా ట్లాడటం ముఖ్యమంత్రి మాను కోవాలి

ఇచ్చోడ రూరల్ మే 11 (ప్రజా జ్యోతి) ఇచ్చొడ మండలంలోని తల మద్రి గ్రామ మాజీ సర్పంచ్ నా గోరావ్, మాజీ ఉప సర్పంచ్ అడేళ్లు, వారి అనుచరులు దాదాపు 100 మంది అధికార కాంగ్రెస్ పార్టీని వీడి ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గ్రా మానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘన స్వాగ తం పలికారు. అనంతరం మా జీ ఉప సర్పంచ్ అడేళ్లు మా ట్లాడుతూ మోసపూరిత కాంగ్రె స్ పార్టీని వీడి ఇంటి పార్టీలో చేరుతున్నందుకు గర్వంగా ఉం దని అన్నారు. అబద్దపు హామీ లు అమలు కానీ హామీలతో అధికార పీఠం ఎక్కిన కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని తేలిం దని అందులో భాగంగా స్వ యానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని తనని దొంగల్లా చూస్తున్నారని చెప్పి రాష్ట్ర ప రువు తీయడాన్ని దృష్టిలో పె ట్టుకొని అలాగే ఎలాంటి సమ యంలోనైనా కష్టం అని తలు పు తడితే అండగా నిలుస్తూ ఎమ్మెల్యేల పనితీరులో రాష్ట్రం లోనే 4వ స్థానంలో నిలిచిన అనిల్ జాధవ్ క్రేజ్ ను చూసి బీఆర్ఎస్ లో చేరడం జరిగింద న్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమం త్రి మీద ఆధారపడి ఉంటుంద ని, అలాంటిది ముఖ్యమంత్రే రాష్ట్ర పరువును తుంగలో క లుపుతున్నారని ప్రజలు తిరిగి కేసీఆర్ కోరుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీకి ఇకపై భవిష్య త్తు ఉండదని తేలిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూగర్భ జలాలపై అధికారుల నజర్

### అడ్డుపడుతున్న చెన్నూరు హస్తం నేత

ప్రజాజ్యోతి మే 11(చెన్నూరు) చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆదేశాలను భేఖాతరు చేస్తూ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడే ప్రభుత్వ అధికారుల విధులకు అడ్డుపడుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నూరు పట్టణానికి చెందిన ఓ కాంగ్రెస్ నేత ఇటీవలే భూగర్భ జలాల రక్షణ శాఖాధికారులు భూగర్భ జలాల దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా చెన్నూరు పట్టణంలోని పలు వాటర్ ప్లాంట్లతో పాటు హెూటళ్ళకు నోటీసులు జారీ చేయగా, ఓ గార్డెన్ ఎదుట ఓ వాటర్ ప్లాంటు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనుచరుడు అధికారుల ఆదేశాలను తుంగలో తొక్కి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లుగా సంబంధిత అధికారులు ఆరోపిస్తుండగా, స్థానికంగా విమర్శలకు తావిస్తోంది. అనుమతి తీసుకోవాలంటూ అధికారులు జారీ చేసిన నోటీసు గడువు ముగిసిపోగా, అట్టి ప్లాంటు నిర్వాహకుడికి అధికారులు లక్ష రూపాయల జరిమానా విధించగా, అతనికి విధించిన జరిమానా చెల్లించకుండా, అనుమతులు కోసం అర్జీ పెట్టుకుంటున్న వ్యాపారులను సైతం మభ్య పెడుతున్నట్లు వ్యాపారులు చర్చించుకుం టున్నారు. ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అధికారులు జారీ చేసిన నోటీసులను రద్దు చేస్తానంటూ కల్లిబొల్లి కబుర్లు చెప్తూ కాలం వెళ్ళదీస్తుండగా, అనుమతుల కోసం అధికారులు ఇచ్చిన గడువు సమీపిస్తుండడంతో వ్యాపారులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. వేసవికాల నేపథ్యంలో తగ్గుముఖం పడుతున్న భూగర్భ జలాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ప్రత్యేక దృష్టి సారిస్తున్న అధికారుల విధులకు అడ్డుపడడం సమంజసం కాదని, నీటి వినియోగం అధికంగా ఉన్న వ్యాపారులు అనుమతులు పొందితే, నీటి దుర్వినియోగాన్ని కొంతైనా అరికట్టవచ్చునని, ఇప్పటికైనా అట్టి కాంగ్రెస్ నేత సంబంధిత అధికారులకు



అడ్డుపడకుండా, వారికి సహకరించాలని స్థానికులు కోరుతున్నారు.

### నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: గణేష్, ఏడి మంచిర్యాల

నీటిని అధిక మోతాదులో వినియోగించే వారికి అనుమతులు తప్పనిసరి. వేసవికాల నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గకుండా నీటి దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకు చెన్నూరులోని పలు వాటర్ ప్లాంట్లతో పాటు వ్యాపారులకు నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో అనుమతులు పొందాలంటూ నోటీసులు జారీ చేశాం. నిర్లక్ష్యం వహించిన ఓ వాటర్ ప్లాంటు నిర్వాహకుడికి లక్ష రూపాయల జరిమానా కూడా విధించగా, అనుమతులు తీసుకోకుండా వ్యాపారులను అడ్డుకుంటున్నాడు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతవారినైనా ఉపేక్షించేది లేదు. ఒకరి మాటలు మాటలు విని అనుమతులు తీసుకోకుండా కాలం వెళ్ళదీస్తే కఠిన చర్యలు తప్పవు.

# ఆదివాసి గిరిజనులను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం






### ట్రై కార్ చైర్మన్ బెల్లమయ్య నాయక్, ఏఐసీసీ రాహుల్ పాల్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ల వెల్లడి
### కొత్త నాయకులను తయారు చేయడమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యం
### అమర జవాన్ మురళి నాయక్‌కుశ్రద్ధాంజలి

ఖానాపూర్ మే 11 (ప్రజాజ్యోతి) ఆదివాసీలు, గిరిజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గిరిజన నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకర్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ లు అన్నారు ఆదివారం జన్నారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్తల సమ్మేళనం, శిక్షణ తరగతులు ప్రారంభించారు. ముందుగా మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాంతో పాటు ఇటీవల ఉగ్రదాడులలో మృతి చెందిన మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రెండు నిమిషాల పాటు మౌనం వహించారు.అనంతరం ఏఐసీసీ ట్రైనింగ్ జాతీయ కోఆర్డినేటర్ రాహుల్ పాల్ ఆదివాసి గిరిజన నాయకులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ. ఆదివాసి గిరిజన నాయకులకు నాయకత్వం వహించేలా ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాల హక్కులపై అవగాహన కల్పించడం కోసమే ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో జరుగుతున్న పరిణామాలను, స్థితిగతులపై తక్షణమే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పరుస్తున్నామని అన్నారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నం చేస్తుందని, ప్రతి ఒక్కరూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను మరువకుండా ఉండాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని అన్నారు. రాజ్యాంగమే మనకు రక్షా అని, రాజ్యాంగం ప్రమాదంలో ఉందని దీన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా మనకు రావాల్సిన వాటా కోసం పోరాడాలని అన్నారు. నాడు హక్కులకై పోరాడిన బిర్సా ముండా,కొమరం భీం లాంటి మహనీయులు ఇచ్చిన స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. ఈ శిక్షణ తరగతులు మూడు రోజులపాటు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క, మరియు మేధావులు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.ఈ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జిలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

